క్లుప్తంగా

18న దొడ్డా సురేష్‌బాబు సంతాప సభ


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జానకీరామాచారి

చిలుకూరు : చిలుకూరు మండల కేంద్రంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించబోయే మాజీ ఎంపీపీ దొడ్డా సురేష్‌బాబు సంతాప సభలో నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అక్కిపనల్లి జానకీరామాచారి, అంబాల రాంబాబు కోరారు. గురువారం చిలుకూరులో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జనార్దన్, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనా యక్, మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ నాగయ్య, నాయకులు షేక్ పాషా, మాదవరపు శ్రీను, అమరగాని లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కేపటీ ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

హుజూర్‌నగర్ : సెప్టెంబర్‌లో నిర్వహించిన నాలెడ్జ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (కేపటీ)ఒలింపియాడ్‌లో హుజూర్‌నగర్‌లోని చైతన్య హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని హెచ్‌ఎం పీవీ రమణారావు గురువారం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో తమ పాఠశాల నుంచి 90 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 51 మంది మొదట లెవెల్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని రెండో లెవెల్‌కు ఎంపికయ్యారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూరియా బుక్స్ పంపిణీ


యూరియా బుక్స్ అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ సైదయ్య, సీఈఓ


చిలుకూరు : మండలంలోని నారాయణపురంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం రైతులకు యూరియా బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య మాట్లాడుతూ.. రైతులకు పంపిణీ చేసే ప్రతి యూరియా బస్తాను బుక్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ పూర్ణ, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి


బీమా చెక్కు అందజేస్తున్న లీడ్ బ్యాంకు జిల్లా రీజనల్ మేనేజర్ అనిల్‌కుమార్

నడిగూడెం : బ్యాంకులలో కల్పిస్తున్న బీమా సౌకర్యాన్ని అర్హత కలిగిన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు రీజనల్ మేనేజర్ అనిల్‌కుమార్ కోరారు. మండలంలోని తెల్లబల్లిలో మూడు కుటుంబాలకు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, జీవన జ్యోతి బీమా యోజన కింద మంజూరైన ఒక్కొక్కరికి రూ. 2 లక్షల విలువైన చెక్కులను బాధిత కుటుంబాలకు గురువారం పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ నాగప్రసాద్, ఎఫ్ఐ మేనేజర్ మూర్తి, ఎస్‌బీఐ ఆకుపాముల మేనేజర్ సుమన్‌కుమార్, సీఎస్‌పీ రాజు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నడిగూడెం కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, ఉదయ్, కోటేశ్వరరావు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

బీసీ బంద్‌కు బీజేపీ మద్దతు


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణప్రసాద్

మునగాల : విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 18న నిర్వహించ తలపెట్టిన బీసీ బంద్‌కు బీజేపీ మద్దతు ఇస్తున్నట్లు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు భద్రంరాజు కృష్ణప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయపరమైన రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. అనంతరం బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ మాట్లాడుతూ.. 18న జరిగే బంద్‌లో బీసీ వర్గాలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ఐతరాజు వీరయ్య, బత్తుల రాంబాబు, వాడపల్లి నరేష్, మండవ శ్రీను, ఎస్.పాపాచారి పాల్గొన్నారు.

అసంపూర్తిగా 'డబుల్ ఇళ్లు'

- నిధులు రాకపోవడంతో మధ్యలోనే ఇళ్ల నిర్మాణ పనులు నిలిపివేత
- మూడేళ్లుగా అందులోనే ఆశ్రయం పొందుతున్న పది కుటుంబాలు
- పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని లబ్ధిదారుల వేడుకోలు


మునగాలలోని హరిజన కాలనీలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు

మునగాల : మండల కేంద్రంలోని హరిజన కాలనీలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2018- 2019 ఆర్థిక సంవత్సరంలో మండల కేంద్రంలోని హరిజన కాలనీలో జీ ప్లస్ వన్ పద్ధతిలో 60 డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఆనాడు జిల్లా మంత్రిగా ఉన్న జగదీష్‌రెడ్డి ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అట్టహాసంగా నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్.. సుమారు 16 ఇళ్లను స్లాబ్ లెవల్‌తో పాటు గోడల నిర్మాణం పూర్తిచేశాడు. ఆ తర్వాత నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ చేతులు ఎత్తివేయడంతో ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. దీంతో గ్రామంలో ఇళ్లులేని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు.. కలగానే మిగిలిపోయాయి. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లోనే సుమారు ఇళ్లు లేని పదికి పైగా కుటుంబాలు గత మూడేళ్లుగా ఆశ్రయం పొందుతున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా మార్చుతారని పలువురు పేదలు ఆశించారు. కానీ అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పట్టించుకున్న నాథుడే లేరు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి లక్షలు వెచ్చించి చేపట్టిన డబుల్ ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

నిధులు రాక ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి

మండల కేంద్రంలో ఐదేళ్ల క్రితం చేపట్టిన 60 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయిన విషయం వాస్తవమే. కాంట్రాక్టర్‌కు సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో పనులను నిలిపివేసినట్లు సమాచారం. ఇంతకు ముందే సదరు కాంట్రాక్టర్‌కు రెండు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన లేదు.

– గుగులోతు వసంత, పీఆర్ ఏఈ, మునగాల

ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి



మండల కేంద్రంలోని హరిజన కాలనీలో గత ప్రభుత్వం చేపట్టిన 60 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో అర్హులైన లబ్ధిదారుల సొంతింటి కల.. కలగానే మిగిలిపోయింది. ప్రభుత్వం తక్షణమే ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులకు కేటాయించాలి.

– ఇటికాల జానుసుందర్, హరిజన కాలనీ, మునగాల

అసంపూర్తి ఇంట్లో ఆశ్రయం పొందుతున్నాం



గ్రామంలో మా కుటుంబానికి సొంత స్థలం, ఇల్లు లేదు. దీంతో గతంలో డబుల్ బెడ్ రూం ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నా. కానీ ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోవడంతో గత్యంతరం లేక గత కొంతకాలంగా మా కుటుంబం అసంపూర్తిగా ఉన్న ఇంట్లోనే ఆశ్రయం పొందుతున్నాం. ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి మాకు కేటాయించాలి.

– కర్నె సునీత, హరిజన కాలనీ

మాకు ఇంటిని కేటాయించాలి



గ్రామంలో మా కుటుంబానికి సొంత ఇల్లు లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇంట్లో సంవత్సర కాలంగా ఆశ్రయం పొందుతున్నాం. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి మా కుటుంబానికి ఇల్లు కేటాయించాలి. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పథకం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో సుమారు 60 కుటుంబాలకు ఆశ్రయం లేకుండా పోయింది.

– తలారి సరోజిని, హరిజన కాలనీ

విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

- జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్


సదస్సులో మాట్లాడుతున్న జడ్జి మారుతి ప్రసాద్

గరిడేపల్లి : విద్యతోనే పేదరికం నిర్మూలన సాధ్యమని హుజూర్‌నగర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గురువారం గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(ఏ) ప్రకారం ప్రతి పౌరుడికి సమాన విద్య, ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను కూడా ప్రతి పౌరుడికి అందేలా అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, అక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే జీవిత సత్యాలను తెలుసుకుంటారన్నారు. కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఏజీపీ సురేష్‌కుమార్, న్యాయవాదులు ఉప్పల గోపాలకృష్ణమూర్తి, భూక్య నాగేశ్వరరావు, చనగాని మహేష్, షేక్ సైదాహుస్సేన్, బుడిగె నరేష్, మోహన్, సంధ్య, రమణారెడ్డి, వట్టికూటి అంజయ్య, శ్రీను, సాయిరాంగౌడ్, సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదానాయక్, ఎస్ఐ నరేష్, ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, ఉపాధ్యాయులు పిట్టల నాగేశ్వరరావు, గుండు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి

గరిడేపల్లి : బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరుతూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు కోరారు. గురువారం మండలంలోని వెలిదండ గ్రామంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అంజయ్య, సాంబయ్య, లచ్చయ్య, నాగేశ్వరరావు, శ్రీను, సంతోష్, మల్లమ్మ, వెంకటమ్మ, సువార్త తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన దగ్గుపాటి సందీప్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గురువారం సందీప్‌ను పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


మునగాల : అన్నప్రాసన చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది


మఠంపల్లి : మాట్లాడుతున్న సీడీపీఓ వెంకటలక్ష్మి

మఠంపల్లి : గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని, పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడీపీఓ వెంకటలక్ష్మి అన్నారు. గురువారం మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెం సెక్టార్ పరిధిలో గల కొత్తదొనబండతండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషక మాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పండ్లు, పాలు, గుడ్లు, మొలకెత్తిన గింజలు, జొన్న రొట్టెలు, ఆకుకూరలు, కూరగాయలు ప్రతి నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం పోషణమాసం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ శ్రీలిఖిత, సూపర్‌వైజర్ నిర్మల, మాజీ సర్పంచ్ విజయబాలానాయక్, కార్యదర్శి నరేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు, అన్నప్రాసన

మునగాల : పోషణ మాసోత్సవంలో భాగంగా మునగాల మండలంలోని బరాఖత్‌గూడెంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, తల్లులు, పిల్లలు, గ ర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పి ంచారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్లు జి.సుధ, షేక్ అమీ దా, షేక్ షబనా, సునీత, ఆయాలు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి


మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు

మునగాల : మహబూబాబాద్ జిల్లా గార్లలో ఈనెల 24, 25 తేదీలలో నిర్వహించబోయే తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి సాంపంగు రాధాకృష్ణ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మహాసభల పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. యూనియన్ మండల అధ్యక్షుడు ఎల్.నాగార్జున, జిల్లా కమిటీ సభ్యురాలు బండారు గురవమ్మ, సభ్యులు కె.రేణుక, ఎస్.నాగలక్ష్మి, ఎల్.ఉదయమ్మ, ఎల్.భిక్షం, సీహెచ్.వెంకటేశ్వర్లు, జె.తిరపయ్య, ఎన్.దుర్గయ్య, సీతరాములు, బాలకృష్ణ పాల్గొన్నారు.

బస్‌షెల్టర్లు లేక ఇక్కట్లు


మునగాలలో ఎండలో నిలబడి బస్సు కోసం నిరీక్షిస్తున్న మహిళలు

మునగాల : మండల కేంద్రంలో బస్‌షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు ఎండ, వానలో నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. జాతీయ రహదారిని నాలుగులైన్లుగా విస్తరించిన తర్వాత మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రి ఎదురుగా జీఎమ్మార్ సంస్థ బస్సులు నిలిపే ప్రాంతంలో కాకుండా వేరే ప్రాంతంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేసింది. దీంతో గత 12 ఏళ్లుగా సదరు షెల్టర్ నిరుపయోగంగా ఉంటుంది. మండల కేంద్రం నుంచి కోదాడ, సూర్యాపేట, హైదరాబాద్, విజయవాడ లాంటి పట్టణాలకు వెళ్లాలంటే స్థానిక సివిల్ ఆసుపత్రి ఎదురుగా రహదారికి ఇరువైపులా ప్రయాణికులు నిలబడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి మండల కేంద్రంలో రహదారికి ఇరుపక్కలా బస్‌షెల్టర్లు ఏర్పాటు చేసి టాయిలెట్ల సౌకర్యం కూడా కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పిటిషన్ ప్రతులు దహనం


పిటిషన్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

మునగాల : రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయానికి బీజేపీనే నైతిక బాధ్యత వహించాలని, ఆ పార్టీలో ఉన్న బీసీలంతా బయటకు రావాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే ఇవ్వడానికి కారణమైన బుట్టం గారి మాధవరెడ్డి వేసిన పిటిషన్ ప్రతులను గురువారం మండల కేంద్రంలో దహనం చేశారు. బీసీ జాతీయ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్, సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పరుశరాములు, నర్సయ్య, సైదులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం


ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డాక్టర్ మద్దిలేటి పసుపుల

నడిగూడెం : మండలంలోని ఎక్లాస్‌ఖాన్‌పేట, ఎక్లాస్‌ఖాన్ పేట తండాలో నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో గతం వారం రోజులుగా నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్.మద్దిలేటి పసుపుల వలంటీర్లుగా పని చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు, ఉత్తమ వలంటీర్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.విజయనాయక్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్.షేక్.జానిపాషా, కర్నాటి శ్రీధర్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, భాస్కర్, కాసాని ఉపేందర్, గంటెపంగు రాములు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంతలు

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో రోడ్డుపై గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళ రోడ్డుపై గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రతీరోజు ఈ మార్గంలో పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


జాన్‌పహాడ్ వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలు

జాబ్‌మేళాను వినియోగించుకోవాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్


హుజూర్‌నగర్ : సింగిల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్


హుజూర్‌నగర్ : మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్


కోదాడ : విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

హుజూర్‌నగర్ : డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీఈఈటీ), సింగరేణి సహకారంతో 150 కంపెనీలతో హుజూర్‌నగర్‌లో ఈనెల 25న నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ కోరారు. హుజూర్‌నగర్ పట్టణంలోని పేర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చేపట్టిన జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు ఆర్డీఓ కార్యాలయంలో జాబ్ మేళా ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి

హుజూర్‌నగర్ : ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని రామ స్వామి గుట్ట వద్ద నిర్మాణంలో ఉన్న సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణలు పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను ఆయన పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. ఏటీసీలో విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి కల్పించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీనివాసులు, హౌజింగ్ పీడీ సిద్ధార్థ, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డీఈ జంగయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకోవాలి

కోదాడ : ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ కోరారు. గురువారం కోదాడలోని కేఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఇంటర్ దశ ఎంతో కీలకమైందని, ఈ సమయంలోనే వచ్చే ఐదు సంవత్సరాలకు కావాల్సిన ప్రణాళికను విద్యార్థులు తయారు చేసుకొని దానికి తగినట్లుగా కష్టపడాలని కోరారు. సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, పుస్తక పఠనానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం కళాశాల సిబ్బంది హాజరును కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన టాయిలెట్స్‌ను వెంటనే నిర్మించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బాలాజీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. కలెక్టర్ వెంట కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వాజీద్ అలీ, కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ తదితరులు ఉన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి


మునగాల : తాడువాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పర్సన్ ఇంచార్జి ఇందిర


గరిడేపల్లి : గడ్డిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ కవిత


నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్

గరిడేపల్లి : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తహసీల్దార్ కవిత అన్నారు. గురువారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గడ్డిపల్లి గ్రామంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు గంటా సుధాకర్‌రెడ్డి, ఎస్ఐ నరేష్, ఆర్ఐ రాంబాబు, సీఈఓ కనకయ్య, సిబ్బంది, సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

నేరేడుచర్ల : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని పెంచికల్‌దిన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సిద్దపంగ శ్రీను అన్నారు. గురువారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు రామినేని హరీష్, వల్లంశట్ల భుజంగరావు, కట్ట సుధాకర్, అలవాల శ్రీధర్, రైతు సంఘం కార్యదర్శి వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మునగాల : మండలంలోని తాడువాయిలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సొసైటీ పర్సన్ ఇంచార్జి (పీఐసీ) చైర్మన్ వి.ఇందిర స్థానిక తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ రమేష్‌దీనదయాళ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ.. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్- ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2.389, సాధారణ రకానికి రూ.2,369 చెల్లించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బుంగా రాజు, వ్యవసాయ విస్తరణాధికారి నాగు, పీఐసీ సభ్యుడు వెంకటనారాయణ, పీఏసీఎస్ కార్యదర్శి చందా ప్రవీణ్‌రెడ్డి, సంఘం సిబ్బంది, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

ఐదు కొనుగోలు కేంద్రాలు..

నడిగూడెం : మండలంలో ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ బూసిరెడ్డి రామకృష్ణారెడ్డి గురువారం తెలిపారు. నడిగూడెంలో సహకార సంఘం, కాగితరామచంద్రాపురం సహకార సంఘం ఆధ్వర్యంలో కాగిత రామచంద్రాపురం, కరివిరాలలో, తెల్లబల్లి సహకార సంఘం, నారాయణపురం ఐకేపీ ఆధ్వర్యంలో నారాయణపురం, సిరిపురం, వల్లాపురం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి


హుజూర్‌నగర్ : సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు


నేరేడుచర్ల : అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సాయి

హుజూర్‌నగర్ : కార్డియో పల్మనరీ రీససిటేషన్ (సీపీఆర్)పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించి మాట్లాడారు. గుండె కొట్టుకోవడం ఆగిన వ్యక్తిని సీపీఆర్ ద్వారా కాపాడావచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ పద్మ, పీహెచ్‌ఎన్‌ఓ నూర్జహాన్ బేగం, ఎస్‌ఓ రెహానా బేగం, కళ్యాణి, భవాని, హెచ్‌ఏ ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, విజయశ్రీ, స్వరూప, ఆశా కార్యకర్తలు సీతా, వినోద ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు రక్షించొచ్చు

నేరేడుచర్ల : ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సీపీఆర్ చేసి ప్రాణాలు రక్షించవచ్చని బస్తీ దవాఖాన డాక్టర్ సాయి అన్నారు. గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రామాపురంలో గల మహాత్మా జ్యోతిరావ్ పూలే బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్, వైద్య సిబ్బంది జీఎం నరసయ్య, 108 సిబ్బంది నాగరాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.